# ఇది కూడా కథే

## ఎం.మస్తాన్‌రెడ్డి

''నన్నే అలా చూస్తూ కూర్చోకపోతే కాగితంమీద కలం పెట్టొచ్చుకదా! అది ఒక కథ అయి అచ్చయితే రచయిత అవుతారు కదా?''

ముప్పై అయిదేళ్ల సహధర్మచారిణి పాతికేళ్ళ క్రితం తీయించిన ఫోటోలోంచి కొంటెగా మాట్లాడినట్లనిపించి ఉలిక్కిపడ్డాను. టేబుల్ మీదున్న లేమినేటెడ్ ఫోటోనే తదేకంగా చూస్తున్నాను. మా పెళ్లిలో ఫోటో ఎలాగూ లేదని, పిల్లలు పుట్టాక ఇద్దరం పక్క పక్కని తీయించుకున్న జంట ఫోటోలోంచి తను విడిపోయి లేమినేటెడ్ ఫోటో ఫ్రేమ్‌లో ఈమధ్యే ఫిక్సయిపోయింది. ఆమె కళ్లు అమాయకంగా నన్నే చూస్తున్నట్లనిపించి, నా కళ్లలో నీళ్లు తిరిగాయి.

అదేమిటో ఎంత ప్రయత్నించినా రచయిత కావాలన్న నా చిరకాల వాంఛ తీరలేదు సరికదా, ఇప్పటికి ఒక్కటంటే ఒక్కకథయినా రాయలేకపోయాను. అసలు నేను రచయితనవుదామన్న ఆలోచన ఇప్పటిదికాదు. నేను ఎనిమిదో తరగతి చదువుతున్న రోజుల్లోనే అంకురించింది. వయస్సు నిండి జీవితంలో పండిపోయినా ఆ ఆలోచన మాత్రం ఇప్పటికీ ఆకృతి దాల్చలేదు. ఎదురుగానున్న ఆమె ఫోటో కింద మిణుకు మిణుకుమని కాంతులు ప్రసరిస్తూ విద్యుత్ దీపం వెలుగుతోంది. ఈ విద్యుత్‌దీపాలు వచ్చి ప్రమిదలకు చోటులేకుండా చేశాయి. ఫోటోమీద పూల దండ సరిచేశాను. తను బతికుండగా ఏనాడూ నన్ను పూలు తెమ్మని అడగలేదు. పోయిన తరువాత కూడా ప్లాస్టిక్ పూలదండతోనే సరిపెట్టుకుంది. చూపులు ఫోటోలోని రూపంపై నిలచి ఆలోచనలు గతంలోకి వెళ్లాయి.

• • •

''వెధవల్లారా! ఎన్ని తిట్టినా మీకు సిగ్గులేదు! పిడతమొహాలు మీరూ! చవట దద్దమ్మలు!'' క్లాస్ రూమ్‌లో తెలుగు మాస్టారు తనకు వచ్చిన తిట్లన్నీ మామీద కురిపిస్తున్నారు.

నిక్కర్లలోంచి ఇంకా ఫ్యాంట్లలోకి మారని వయసు నాది. పై పెదవి మీద మీసకట్టు జాడైనా లేదు.

''పొరుగురాష్ట్రం నుంచి వచ్చిన అమ్మాయి! ఇంట్లో మాట్లాడేది ఒరియా భాష! అయినా మూడు పేజీల కథ ఆలోచించి ముత్యాల్లాంటి అక్షరాలతో రాసుకొచ్చింది. ఒక్క వ్యాకరణ దోషం లేదు! కథలో చక్కటి నీతి ఉంది. మీరూ ఉన్నారు, కోతి వెధవలు! ఎందుకూ..? ఎవడ్రా! వెనుక బెంచీలోంచి గుసగుసలాడుతున్నది? లే! లేచి నిలబడు'' కోపంతో మాస్టారు ఊగిపోతున్నారు.

గుసగుసలాడింది నేనే గనుక భయం భయంగా లేచి నిలబడ్డాను.

''నువ్వా నాయనా? బెంచీ మీద నిలబడు వెధవా! ఏం గొప్ప కథ రాసుకొచ్చావని ఆ విరగబాటు? నా మాటలు కూడా వినకుండా వెనుకనుంచి లెక్చరిస్తున్నావు?'' తన చేతిలోనున్న కాగితాల బొత్తిలోంచి నేను రాసిన కాగితాలు తీసారు మాస్టారు.

ఆడపిల్ల ముందు పరువు తీస్తున్నారన్న అహం పొడుచుకొస్తున్నా, బెంచీమీద నిలబడకపోతే అతని ముందు టేబుల్‌పైనున్న డస్టరు నాతలమీద నర్తించడం ఖాయమని భయపడుతూ బెంచీ ఎక్కాను.

'సైలెన్స్!' నేను రాసిన కాగితాల్లోని వాక్యాలు చదవడం ప్రారంభించారు. ''అనగనగా ఒక రాణి ఉండెను. ఆమెకు ఆరుగురు కొడుకులుండిరి. వారు సముద్రంలోకి వెళ్లి ఆరు చేపలు తెచ్చిరి. వాటిని ఎండబెట్టిరి. ఇదట్రా నువు బాగా ఆలోచించి రాసింది?'' ఈసారి మరింత కోపంతో ఊగిపోతున్నారు మాస్టారు. ఆయన అంత గట్టిగా తిడుతున్న తిట్లకంటె, నా కథ చదువుతున్నప్పుడు ఆ అమ్మాయి కిసుక్కున నవ్విన నవ్వు నన్ను మరింత బాధించింది.

''కథల్ని కూడా కాపీ కొట్టడం ఇప్పటినుంచే నేర్చుకుంటున్నావన్నమాట! తరువాత ఏం రాశావు నాయనా? వాటిలో ఒక చేప ఎండలేదు... చేపా! ఎందుకు ఎండలేదు? అని అడిగి... సరిగా చీల్చలేదు అని చేప బదులు ప... అవును మరి. ఎప్పుడూ చీల్చుకోవడాలూ, ... వడాలు జాతి లక్షణాలు ఎక్కడికి పోతా... మాస్టారి వాక్ ప్రవాహానికి అడ్డుకట్ట వేద్దామని-

''అదికాదు మాస్టారూ! అసలు ఏం జ... దంటే..'' అంటూ చెప్పబోయాను నా వాక్యం పూ... కాకుండానే.

''నోర్మూయ్ వెధవా! నోరు విప్పావంటే రెండు ... పులూ కుట్టేస్తాను. మళ్లీ మాట్లాడావంటే ఆ అమ్మా... యిచేత లెంపకాయ కొట్టిస్తాను'' మరింత కోపంగా అన్నారు మాస్టారు.

నేను నేల చూపులు చూస్తూ నిల్చుండిపోయాను. మళ్లీ మాట్లాడితే మాస్టారు అన్నంతపనీ చేస్తారని.

ఇంతలో నా అదృష్టంకొద్దీ బెల్లు మోగడంతో బతికిపోయాను.

• • •

''ఏరా! మొహం అలా వేలాడేసుకొస్తున్నావ్?'' స్కూల్ నుంచి ఇల్లు చేరగానే అడిగింది అమ్మ వంటింటిలోకి నడుస్తూ. ఆమె వెంటే నడచి విషయం చెప్పాను.

''ఓస్! ఆ మాత్రం దానికే అంత దిగులెందుకురా? మీ అక్కయ్యకు బోలెడు కథలు తెలుసు. అడిగి చెప్పించుకుని రాయి'' సలహా ఇచ్చింది అమ్మ.

చదువుమానేసి ఇంట్లో అమ్మకు సహాయంగా ఉంటోంది అక్కయ్య.

''తను చెప్పిందే ఈకథ! మార్చి రాసుకోమంది!'' అన్నాను ముక్కు ఎగబీల్చుతూ.

నామాటలేం పట్టనట్టు కరివేపాకు తాలింపులో వేసింది అక్కడేవున్న అక్కయ్య.

ఆమెవైపు కోపంగా చూసి, జరిగిన అవమానాన్ని తలచుకుంటూ డాబామీదికి వెళ్లిపోయాను. నా ఏడుపు వీళ్లిద్దరి కంటా పడకూడదని.

• • •

కథ రాయడానికి ఆలోచనలు రావాలన్నా, కథలు రాయాలన్నా ఏకాంతం కావాలన్నారు మా ఊళ్లో రచయితలు కొందరు. అప్పటి నుంచీ అందరికీ దూరంగా ఉంటూ ఏకాంతంగా కలం, కాగితాలు పట్టుకుని పొలంలోకి, ఏటి గట్టుకి పోయి కథ రాయాలని ప్రయత్నం చేశాను. 'అనగనగా ఒక రాజు' కథలు, బామ్మ చెప్పిన 'భట్టి విక్రమార్క' కథలు, అమ్మ చెప్పిన 'కృష్ణలీలలు' కథలు, బడిలో బోధించిన 'పంచతంత్రం' కథలే గుర్తుకొచ్చేవి తప్ప కొత్త కథ ఎలా రాయాలో? ఎలా మొదలుపెట్టాలో తెలియలేదు.

'కాదేదీ కవితను అనర్హమ్'అని మహాకవి శ్రీశ్రీ అన్నాడుగాని, కథకు ఏది అర్హమో చెప్పిపుంటే

బావుణ్ణు అనిపించింది.

• • •

జీవితం అన్నాక విషాదం, ఆనందం అనివార్యం.

నేను డిగ్రీ చదువుతుండగా నాన్నగారు పోయారు. నామీద బాధ్యతలు పెరిగాయి. నాన్నగారికున్న మంచిపేరు, బతికుండగా ఆయన పదిమందికి చేసిన ఉపకారం, నాకు ఒక ఎయిడెడ్ స్కూల్లో టీచర్‌గా ఉద్యోగం రావడానికి ఉపకరించాయి.

తరువాత అక్కయ్యకు పెళ్ళి. ఆమె మూడు కాన్పులు మా ఇంట్లోనే జరిగిన తరువాత కాస్త ఊపిరి తీసుకుని కథ గురించి ఆలోచించే తీరిక దొరికింది నాకు. ఎలాగూ రచయితను అవుతాను కదా అని. ఇంట్లో లుంగీలు కట్టడం మానేసి, పైజమాలు తొడగడం అలవాటు చేసుకున్నాను. ఒక కథయినా అచ్చయిన తరువాత ఇక ఫాంటూ, షర్టూ వదిలేసి, పైజమా, లాల్చీలు మాత్రమే ధరించి బయట తిరగాలని నిర్ణయించుకున్నాను.

ఇంట్లో నా ప్రవర్తన అమ్మకు వింతగా అనిపించినట్లు ఒకటి రెండుసార్లు ఆమె చూపుల్లో నాకు కనిపించింది. అయితే నా ప్రవర్తనను ఆమె తప్పుగా అర్థం చేసుకుందని అమ్మ తన నిర్ణయాన్ని ప్రకటించినపుడు నాకు తెలిసింది.

వెంటనే నాకు పెళ్లి చేయాలంది! నేను ఒప్పుకోలేదు!

'పెళ్లయితేనే జీవితం పరిపూర్ణం అవుతుందని' అన్నారు బంధువులు.

కాంతం వస్తే ఆమెతో కలసి ఉన్నా ఏకాంతంగానే ఉన్నట్టు అనిపిస్తుందని, ఇద్దరూ కలసి ఏకాంతంగా ఉండాలని కూడా అనిపిస్తుందని, అర్ధాంగి కరుణా కటాక్షాలతో, ఆమె సహకార సేవలతో చిన్న చిన్న కథలేంఖర్మ పెద్ద పెద్ద నవలలే రాయొచ్చని కొందరు సూచించారు.

త్యాగరాజస్వామికి అనుక్షణం అతని అర్ధాంగి వెంటనుండి సహకరించబట్టే 'శాంతమూ లేక సౌఖ్యమూ లేదు' అన్న కీర్తన రాసాడని, పెళ్లి కాక పోయి ఉంటే 'కాంతమూ లేక సౌఖ్యమూలేదు' అని రాసి వుండేవాడని కొందరు సంగీతాభిమానులు అన్నారు.


'అసలు పోతన భాగవతం రాయడానికి రామభక్తి తోపాటు, అతని అర్ధాంగి 'స్వామిభక్తి' కూడా ప్రధాన కారణమని తత్వం బోధించారు గుళ్లోని పూజారి గారు.


ఇంతమంది ఇన్ని విధాల చెప్పిన తరువాత ఇంక తప్పదని వాళ్ల మాటలకు తలవంచి, పెళ్లి పందిట్లో నాపక్కన తలవంచుకుని కూర్చున్న ఆమె మెడలో తాళి కట్టాను.

• • •


''అలా సిగ్గుపడుతూ తలవంచుకుని కూర్చోకు. నేను చెప్పేది శ్రద్ధగా విను!'' మొదటిరాత్రి గదిలో నా జీవిత భాగస్వామితో నేను అలా మాట్లాడ్డంతో ఆమె తలెత్తి నావైపు బెరుగ్గా చూసింది.

''నాదొక తీరని కోరిక ఉండిపోయింది'' అన్నాను





## తెలుగు చాలా కష్టం!



అంటోన్న గజాలాతో ఓ బుల్లి ఇంటర్వ్యూ-

మీరు మోడలింగ్‌లో చేశారా?

★ అవును.

ఏం చదువుకున్నారు?

★ ఇంటర్ సెకండియర్

తెలుగు వచ్చా?

★ అమ్మో! చాలా కష్టమైన భాషండీ బాబూ!

ప్రేమ గురించి?

★ చాలా చిన్నదాన్ని... నన్నడుగుతారేంటి?

పోనీ రొమాన్స్?

★ చచ్చేంత సిగ్గు ( ఓహో? )

ఏ ఏ భాషల్లో నటిస్తున్నారు?

★ తమిళ్‌లో రెండు సినిమాలు చేస్తున్నా.

## సస్పెన్స్

ముల్లా ఓమర్, బిన్‌లాడెన్, జార్జ్‌బుష్ లాంటి క్యారెక్టర్ల ఆధారంగా ఓ సినిమా వస్తోంది. ఇండస్ట్రీలో దీని గురించే టాక్. అయితే హీరో ఎవరు? విలన్ ఎవరు? అనేది సస్పెన్సట... ప్రెస్‌మీట్‌లో చెప్పగానే మిగతా విషయాలు మీకందిస్తాం! సరేనా!

- ప్రియ

ఉపన్యాసానికి ముందు ఉపోద్ఘాతం ఇస్తూ-

ఏమిటన్నట్లు నావైపు భయంగా చూసింది.

''నేను ఒక గొప్ప రచయితను కావాలనుకుంటున్నాను. అందుకు నీ పూర్తి సహాయ సహకారాలు కావాలి. నా మూడ్‌ని బట్టి నాకు కావలిసనవి నువు అమర్చి పెడుతుండాలి. నేను రాస్తూ, రాస్తూ నీళ్లతో పాటు నిన్నూ మరచిపోయినా నువ్వే గమనించి జాగ్రత్తగా చూసుకోవాలి. నేను ఏకబిగిన రాసుకుపోతుంటే నువు నన్ను పలకరించి డిస్టర్బ్ చేయకూడదు. రచనాలోకంలోంచి నేను బాహ్య ప్రపంచంలోకి వచ్చేంతవరకూ నన్ను కదపకూడదు! అర్ధమయిందా?'' అన్నాను.

'ఓస్! ఇంతేనా!' అన్నట్లు హాయిగా నిట్టూర్చింది.

''నువ్వెప్పుడైనా కథలు రాసావా?'' అడిగాను.

''లేదండీ!'' నెమ్మదిగా అంది.

''పోనీ చదివేదానివా?''

''అప్పుడప్పుడూ..''

''వెరీగుడ్! ఇద్దరమూ కథలు రాస్తూ కూర్చుంటే కాపురం కొల్లేట్లో కలుస్తుంది. నేను రాస్తుంటాను. నువు చదువు.'' అన్నాను.

బదులివ్వకుండా తల ఊపింది.

''చాలామంది పెళ్లి అయ్యాకే గొప్ప రచయితలు అయ్యారుట. ప్రతి మగాడి విజయం వెనుకా ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఒక స్త్రీ హస్తం, ప్రోత్సాహం ఉంటాయట! కాబట్టి నువు నా వెనుకే ఉండాలి. ముందుకాదు.'' అన్నాను.

ఎంత కనబడకుండా దాచుకుందామని ప్రయత్నించినా ఆమె ముఖంలో విసుగు నాకు కనబడింది.

అది గమనించి నేను గదిలో లైటు ఆర్పేసాను.

• • •

మూడు రాత్రులయినాక కథ మొదలు పెడదామనుకున్నాన్నేను. మూడు నెలలైనా ఒక్క వాక్యం కూడా రాయలేకపోయాను. రాసే అవకాశం రాలేదు. కొత్త కాపురంలో రోజులు క్షణాలుగాను, నెలలు నిముషాలుగాను గడచిపోయాయి. తరువాత మా ఆవిడ నెల తప్పిందన్నారు. తనను పుట్టింటికి పంపితే, ఇంక సంసారయావ ఉండదనుకున్నాను. హాయిగా కథలు రాసుకోవచ్చుననుకున్నాను.

కానీ నేను వేసిన మూడు ముళ్లకు దీటుగా ఆమె ఈ మూడు నెలల్లో నన్ను ముప్పైమూళ్లతో బంధించిందన్న నిజాన్ని ఆమె పుట్టింటికెళ్లిన తరువాత గ్రహించాను. మళ్లీ ఆమె మా 'వంశాంకురాన్ని' ఎత్తుకుని మాయింటికి తిరిగి వచ్చేంతవరకూ నేను 'లేఖలు' రాస్తూ కాలం గడిపానే తప్ప కథలు మాత్రం రాయలేకపోయాను.

''మీరు రాసిన ఉత్తరాలు చదువుతుంటే కథలు చదివినట్టే ఉంటుందండీ! మీరు కథలు రాయాలండీ.'' అంది బిడ్డను చంకనెత్తుకొని వచ్చిన మా ఆవిడ.

మనవడ్ని చూసిన అమ్మ సంబరం అంబరాన్ని తాకింది. నాన్నే మళ్లీ పుట్టారని వాడికి నాన్నగారి పేరే పెట్టించినా 'నాయనా ఇలారా! బాబూ, ఏదీ ముద్దివ్వు!' అంటూ పిలిచేదేగాని అమ్మ వాడినెప్పుడూ పేరు పెట్టి పిలవలేదు.

నా ఉత్తరాలే కథల్లా ఉంటాయన్న మా ఆవిడిచ్చిన 'కాంప్లిమెంట్'ను అందుకుని మళ్లీ కథలు రాయాలని ప్రయత్నించాను. నన్ను డిస్టర్బ్ చేయకూడదని, నా ఏకాంతానికి భంగం కలిగించకూడదని, మా చంటోడికి వాడి భాషలో నేను బోధించలేదుగనుక వాడి సహజ ధోరణిలో వాడు ప్రవర్తించి నా ప్రయత్నానికి అడ్డుపడుతూనే ఉన్నాడు.

వాడి ఆటంకాలు నాకు కోపం తెప్పించలేదు. పైగా ఎంతో ఆనందాన్ని కలిగిస్తుండడంతో వాడితో ఆడుతూ, పాడుతూ గడపడంలో నాకు లభించిన ఆనందం నాకు కథ రాసే అవకాశం ఇవ్వలేదు. చంటోడితోపాటు మా ఆవిడతోనూ పంచుకున్న ఆనందం మళ్లీ ఆవిడకు పుట్టింటి యోగం కల్పించింది. మళ్లీ నేను 'ఉత్తరాల రచయితను' అయ్యానే తప్ప, కథా రచయితను కాలేకపోయాను.


ఈసారి చంటిదాన్ని ఎత్తుకుని వచ్చిన మా ఆవిడ పుట్టింట్లో 'తన కాలమంతా నా ఉత్తరాలు చదవడంతోనే గడచిపోయిందని' ఎంతో ఆనందంగా అంది. నాలో రచయితనవ్వాలన్న కోరిక మళ్లీ పురి విప్పింది.

ఈ 'ఆకలి'కాలంలో ఇద్దరు పిల్లల్ని మించి పెంచి పెద్ద చేయలేమని, మేం ఇద్దరమూ ఒక నిర్ణయానికొచ్చాం. రోజులు హాయిగా దొర్లిపోతున్నాయి. కానీ కథ రాద్దామనుకున్న రోజునే ఓసారి మా పెద్దాడికి విరేచనాలు, మరోసారి చంటిదానికి వాంతులు వంటి సంఘటనలు జరిగాయి. పిల్లలిద్దరికీ బాగుంటే వాళ్ల అమ్మకు నలతగా ఉండేది. వీళ్లు ముగ్గురూ బాగుంటే మా అమ్మకు సుస్తీ చేసేది. కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటే నాకు పని వత్తిడి పెరిగేది. అలా నేను కథ రాసే ప్రయత్నం వాయిదాపడేది.

• • •

రోజులు నెలలు, నెలలు సంవత్సరాలయ్యాయి.

పిల్లలిద్దరూ పెద్దవాళ్లయి చదువులు ప్రారంభించారు. ఇంట్లో బాధ్యతలూ, ఖర్చులూ పెరిగి సంపాదన చాలకపోవడంతో ఊళ్లో పదిమందికి ప్రైవేటు చెప్పడానికి ఒప్పుకున్నాను. బాధ్యతలు పెరుగుతున్నకొద్దీ, నేను ప్రైవేటు చెప్పే పిల్లల సంఖ్య పెరిగింది. రోజుకున్న ఇరవై నాలుగు గంటలు సరిపో



డంలేదు. జీవితం కమ్మగా సాగుతోందిగాని కలం ముందుకు సాగడంలేదు.

అమ్మాయి పెళ్లి సందడి! అప్పగింతలు–

అబ్బాయికి ఉద్యోగంతోపాటు మంచి సంబంధం రావడంతో వాడిపెళ్లి, ఉద్యోగరీత్యా వేరుకాపురం–

అన్నీ యధాప్రకారం జరిగిపోయినా, ఎంతోవేగంగా జరిగిపోయాయనిపించింది నాకు. మనవడు, మనవరాలి పెళ్లిళ్లు చూసిన తరువాత ఆనందంగా నిద్రలోనే ఒకరోజు నాన్నగారి దగ్గరకు వెళ్లిపోయింది అమ్మ!

పదవీ విరమణరోజు రావడంతో నేను ఉద్యోగ బాధ్యతల నుంచి తప్పుకున్నాను.

జీవితంలో చేదూ, తీపి అన్నీ రుచి చూస్తున్నాను.

• • •

జీవితంలో ఆరోజుని ఎప్పటికీ మరచిపోలేను నేను!

ఉద్యోగ బాధ్యతలు లేవు! భరించలేనన్ని సంసార బాధ్యతలూ లేవు!

ఇంట్లో పండుటాకుల్లా మేము ఇద్దరమే ఉన్నాం. ఇక అంతా విశ్రాంతే కనుక హాయిగా కథలు రాసుకోవచ్చు అనుకుంటూ రాత్రి కాస్త తొందరగానే నిద్రపోయాను.

ఎంత కథలు రాస్తే, యాభై అయినా అచ్చులో రాకపోవు. వాటితో ఒక కథా సంపుటి వెలువరించి, దాన్ని ఒక మంత్రిగారికి అంకితమిస్తే? ప్రతిఫలంగా ఆ పుస్తకానికి సాహిత్య అకాడెమీ అవార్డు!... సన్మానసభ.. దండలూ.. పొగడ్తలూ.. 'నేనింత గొప్పవాడ్ని కావడానికి నా వెనుకనున్న ఒక స్త్రీ అమృతహస్తమే కారణం' అంటూ వేదికమీద నా సహధర్మచారిణిని అందరికీ పరిచయం చేసినపుడు ఆమె కళ్లల్లో పొంగుతున్న ఆనందం... గుండెల మీద ఏదో బరువు కదలినట్లు అనిపిస్తే ఉలిక్కిపడి కళ్లు తెరిచాను.

మగత నిద్రలో మధుమైనకల!

ఓహ్! కలే ఇంత ఆనందాన్నిస్తే.. వాస్తవం ఇంకెంత అద్భుతంగా ఉంటుందో? అనుకుంటూ గుండెల మీద చేత్తో తడిమాను.

నా గుండెలమీద తలపెట్టుకుని మా ఆవిడ ఏదో గొణుగుతోంది.

అది విష్ణు సహస్ర నామమని తెలుసుకోడానికి నాకు క్షణకాలం పట్టింది.

మంచం మీంచే గోడగడియారంవైపు చూశాను. తెల్లవారుజాము మూడున్నర గంటలయింది.

బ్రహ్మకాలం! మంచి ముహూర్తం! లేచి, కథరాసి నా రచనా జీవితానికి నాంది పలకాలనుకున్నాను.

''ఇదిగో! నిన్నే! కాస్త పక్కకు ఒత్తిగిల్లి పడుకో! నే వెళ్లి కథ రాయాలి'' అన్నాను గుండెల మీదనున్న ఆమె తల నిమురుతూ.

''రేపటి నుండి రాసుకోండి! ఇవాళ్టికి నన్నిలా పడుకోనివ్వండి'' అంది ఆ స్వరంలో ఎన్నడూ లేని వణుకు.

''ఏవయింది? వంట్లో బావులేదా?'' సందేహంగా అడిగాను ఆమె తల నిమురుతూనే.

ఆమె బదులు పలుకలేదు. ఆమె గొంతులోంచి విష్ణు సహస్రనామం మాత్రం సన్నగా వినబడుతోంది.

''సరే! కదలకుండా పడుకో!'' అన్నాను ఆమె తల మీద నుంచి చేయి తీయకుండానే.

కదలకుండా పడుకోమన్నానుకదాని శాశ్వత నిద్రలోకి వెళ్లిపోతుందని నేను అనుకోలేదు!

'అదృష్టవంతురాలు! ముత్తయిదువగా పోయింది' అన్నారు కొందరు.

'ఎన్ని జన్మల్లో నోచిన నోముల పుణ్యమో పుణ్యస్త్రీగా కన్నుమూసింది' అన్నారు అందరూ.

అబ్బాయి, అమ్మాయి విడివిడిగా వచ్చి నన్ను బ్రతిమలాడారు. వచ్చి తమ దగ్గర ఉండమని.

''నా పనులు నేను చేసుకోలేని స్థితికి వృద్ధాప్యం నన్ను తీసుకువెళితే తప్పనిసరై అప్పుడు వస్తాను'' అంటూ పిల్లలిద్దరికీ నచ్చజెప్పాను.

నా పట్టుదల తెలిసినవాళ్లు నన్ను మరి బలవంతపెట్టలేదు.

కాలం దొర్లుతోంది.

• • •

ఇపుడు అనంత ఏకాంతం. అంతా తీరికే! అందుకే కథ రాయాలని టేబుల్‌పై కాగితాలు పెట్టుకుని, కలం పట్టుకుని కూర్చున్నాను.

తెల్లకాగితాలు అక్షరాలతో నల్లబడుతున్నాయి! కానీ వాక్యాలు కథారూపం దాల్చడంలేదు. మంచి కథ రాయాలి. వినూత్నమైన కథ వస్తువును ఎంచుకుని, తొలి కథతోనే మంచి రచయితగా గుర్తింపు తెచ్చుకోవాలి.

ఆలోచనలు ఒకవైపు.. కాగితాలపై కలం రాస్తున్న వాక్యాలు మరోవైపు! పొంతన కుదరడంలేదు.. అలసటగా అనిపించి ఆగాను.

టేబుల్ మీదున్న మా ఆవిడ ఫోటోవైపు మరోసారి చూశాను!

ఈసారి ఆమె నిండుగా నవ్వుతున్నట్టనిపించింది.

ఆశ్చర్యంగా చూశాను.

''ఇంకా రాసేదేమిటండీ! ఇంతవరకూ మీరు రాసింది కథ కాదా?'' అన్నట్టు నవ్వుతోంది!

ఆశ్చర్యపోయి కాగితాల్లవైపు చూశాను!

అవును ఇది కథ కాదా? ఎందుకు కాదు? ఇది కూడా కథే.. జీవితకథ!

★

## యుద్ధం

''మూడవ ప్రపంచయుద్ధం ఎప్పుడొస్తుంది?'' అడిగింది భార్య భర్తని.

''నేను నీకు జీతం ఇవ్వనిరోజు.''

**- కలపర్తి సత్యం** (ఏలూరు)

## కప్పు

''నేను కప్పు గెలుచుకున్నాను నాన్నా!'' ఆనందంగా చెప్పాడు కొడుకు.

''ఎందులో గెలుచుకున్నావు నాన్నా!'' ఎంతో ఆనందంగా అడిగాడు తండ్రి.

''హోమ్‌వర్క్ చేయకపోవటంవల్ల రోజూ టీచర్ గోడకుర్చీ వేయించటంతో ప్రాక్టీస్ బాగా కుదిరింది. దాంతో 'గోడకుర్చీ గేమ్'లో రెండు గంటలపాటు గోడకుర్చీ వేసి కప్పుని గెలిచాను'' చెప్పాడు పుత్రరత్నం.

## ఊటీ

''మా హనీమూన్‌కి ఊటీ పంపిస్తానని చెప్పి, మమ్మల్ని కోఠీ పంపిస్తారా'' ఉక్రోషంగా అడిగాడు అల్లుడు.

''నువ్వు ఇంజనీర్‌వని నీకు మా అమ్మాయినిచ్చి పెళ్ళి చేశాక తెలిసింది నీవు ఇంజన్ మెకానిక్‌వని, అందుకే అలా చేశాను'' చెప్పాడు మామ.

**- బొజ్జి ధనుంజయ్** (ఆరపేట)

## టీవీ

''ఆ రాజ్యలక్ష్మి పది నిమిషాలు మాట్లాడుతుంది. ఐదు నిమిషాలు ఆగుతుంది. మళ్ళీ మాట్లాడుతుంది. మళ్ళీ ఆగుతుంది. ఎందుకలా చేస్తుంది?'' అడిగింది సుబ్బలక్ష్మి, ఆదిలక్ష్మిని.

''ఆమె ఈమధ్య టీవీ సీరియల్స్‌కు అలవాటుపడిందిలే'' అని అసలు విషయం చెప్పింది ఆదిలక్ష్మి.

**- షేక్ అస్లాం షరీఫ్** (శాంతినగర్)

